సాక్షి
విశాఖపట్నం
గురువారం । 26 । అక్టోబర్ । 2023



గంగమ్మ ఒడికి దుర్గమ్మ

దుర్గమ్మ గంగమ్మ ఒడిని చేరుకుంది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో పూజలు అందుకున్న దుర్గాదేవికి భక్తులు వీడ్కోలు పలికారు. 8లో



పలురైళ్ల గమ్యం కుదింపు

కేకే లైన్‌లో ప్రయాణించే పలు ప్రయాణికుల రైళ్లు ఆయా తేదీల్లో గమ్యం కుదిస్తున్నట్లు వాల్తేర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. 8లో

సత్తా చాటిన అహానా, భవేష్



జోనల్ స్థాయి సీబీఎస్‌సీ క్లస్టర్ 7 మీట్‌లో భాగంగా నిర్వహించిన పోటీల్లో అహానా, భవేష్ సత్తా చాటారు. 8లో

న్యూస్‌రీల్

గవర్నర్ రాక రేపు



మహారాణిపేట: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈనెల 27న విశాఖ వస్తున్నారు. గన్నవరం నుంచి విమానంలో సాయంత్రం 4.10 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి నేరుగా నొవొటెల్ హోటల్ చేరుకొని అక్కడే బస చేస్తారు. 28న ఉదయం 11 గంటలకు విశాఖ విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కి స్వాగతం పలుకుతారు. ఉపరాష్ట్రపతితో నేరుగా ఆంధ్ర మెడికల్ కాలేజీకి 11.30 గంటలకు చేరుకొని మధ్యాహ్నం 1.05 గంట వరకు అక్కడే ఉంటారు. అనంతగరం గవర్నర్ నొవొటెల్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 3.55 గంటలకు విశాఖ విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలుకుతారు. 4.35 గంటలకు గన్నవరం బయలుదేరుతారు.

28న మధ్యాహ్నం 2.30 గంటల వరకే అప్పన్న దర్శనాలు



సింహాచలం : చంద్రగ్రహణం కారణంగా శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దర్శనాలు ఈనెల 28న మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే లభిస్తాయని ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. తిరిగి 29న ఉదయం 8 నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 28న అర్ధరాత్రి దాటాకా 1.07 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 2.36 గంటల వరకు ఉంటుందన్నారు. గ్రహణం కారణంగా 28న రాత్రి ఆరాధన, 29న ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, స్వర్ణపుష్పార్చన, గరుడసేవలు రద్దు చేసినట్లు తెలిపారు.

జెడ్పీ సీఈవోగా పోలినాయుడు



మహారాణిపేట: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా ఎం.పోలినాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలినాయుడు గతంలో వి.మాడుగుల మండలం ఎంపీడీవోగా పని చేశారు. కొద్ది నెలల క్రితం డివిజనల్ లెవెల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో)గా పదోన్నతి లభించింది. ప్రస్తుతం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు వద్ద ఓఎస్‌డీగా పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సీఈవోగా చేసిన పి.శ్రీరామ్మూర్తిని మాతృశాఖ అయిన సహకార శాఖకు బదిలీ చేశారు.

శంకరమఠంలో అయ్యప్ప దీక్షా పీఠం

- 2 నుంచి నిత్య అన్నప్రసాద వితరణ



లక్ష్మీగణపతి హోమం చేస్తున్న స్వాములు

సీతంపేట: శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైలా ఆదిమోహన్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శంకరమఠం మొదటి అంతస్తులో బుధవారం అయ్యప్ప దీక్షా పీఠం ప్రారంభించారు. అయ్యప్ప స్వామి దీక్షా మాల ధారణతో ప్రారంభమై లక్ష్మీగణపతి హోమం, పంచామృతాభిషేకం, అలంకరణ నిర్వహించారు. స్వాములకు నవంబర్ 2 నుంచి జనవరి 10 వరకు నిత్య అన్నప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప మహా సంగమం కార్యాచరణ కమిటీ చైర్మన్ ఎం.కృష్ణయ్య పాల్గొన్నారు.

నేవీ ఎస్ఎస్‌సీ ఆఫీసర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

సింధియా: ఇండియన్ నేవీ షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఆఫీసర్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 2024 జూన్‌లో కోర్సులో చేరాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అవివాహిత పురుషులు, మహిళా అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. దరఖాస్తు గడువు ఈ నెల 29వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. వివరాల కోసం అక్టోబర్ 21వ తేదీ నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ ప్రకటనను చూడాలని పేర్కొన్నారు. అభ్యర్థులు http:// joinindiannavy. gov.in ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించారు.

మెట్రో ముందడుగు



విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుకు మరో ముందడుగు. వచ్చే ఏడాది సంక్రాంతికి పునాది రాయి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ సమగ్ర సర్వే నిర్వహించి.. రద్దీతో పాటు స్థలానికి అనుగుణంగా మెట్రో స్టేషన్లు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలి.. ఎన్ని కిలోమీటర్ల పరిధిలో స్టేషన్ రావాలి.. వంటి అంశాలతో కూడిన డీపీఆర్‌ని సిద్ధం చేసింది. తొలి విడతగా కారిడార్–1ని పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. ఈ కారిడార్‌లో స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34.40 కి.మీ ట్రాక్ వెంబడి 29 స్టేషన్లు రానున్నాయి.

- తొలివిడతలో కారిడార్–1 పనులు ప్రారంభానికి సన్నాహాలు
- స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 29 స్టేషన్లతో 34.40 కి.మీ మేర ఏర్పాటు
- మద్దిలపాలెం డిపోని అనుసంధానం చేస్తూ ఇంటిగ్రేటెడ్ స్టేషన్
- కొన్ని ప్రాంతాల్లో కి.మీ లోపే మెట్రో స్టేషన్ ఏర్పాటు

సాక్షి, విశాఖపట్నం : పరిపాలన రాజధాని విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టు పనులు త్వరితగతిన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం ప్రజలకు రవాణా సౌకర్యాలు భవిష్యత్తులో మెరుగుపరిచేందుకు మెట్రోపై దృష్టి సారించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విశాఖ నుంచి పరిపాలన సాగించేందుకు అడుగులు పడుతున్న తరుణంలో.. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉంది. మెట్రో రైలు రాకతో ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుంది. అందుకే రెండు ఫేజ్‌ల్లో 76.9 కి.మీ మేర నాలుగు లైట్ మెట్రో కారిడార్లలో 54 మెట్రో స్టేషన్లు, రెండు డిపోలు ఏర్పాటు చేయనున్నారు. కారిడార్–1లో స్టీల్‌ప్లాంట్ గేట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కి.మీ లైట్ మెట్రో ట్రాక్ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో మొత్తం 29 స్టేషన్లు రానున్నాయి. ఇది వీలైనంత త్వరగా పూర్తి చేసి ట్రైన్లు నడిపించి ప్రజల్లో నమ్మకం కలిగించాలని భావిస్తున్నారు.

కారిడార్–1	స్టీల్‌ప్లాంట్ గేట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు..
	34.40 కి.మీ, 29 స్టేషన్లు
కారిడార్–2	గురుద్వార్ నుంచి పాత పోస్టాఫీస్ వరకు..
	5.08 కి.మీ, 6 స్టేషన్లు
కారిడార్–3	తాటిచెట్లపాలెం నుంచి ఆర్‌కే బీచ్ వరకు..
	6.75 కి.మీ, 7 స్టేషన్లు
కారిడార్–4	కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు..
	30.67 కి.మీ, 12 స్టేషన్లు

లైట్ మెట్రో ప్రాజెక్టు స్వరూపం ఇలా..

ప్రాజెక్టు విస్తీర్ణం	76.90 కి.మీ, 54 స్టేషన్లు
మొత్తం అంచనా వ్యయం	రూ.14,309 కోట్లు
ఫేజ్–1లో కారిడార్–1, 2, 3 నిర్మాణానికి	రూ.9,699 కోట్ల అంచనా వ్యయం
ఫేజ్–2లో కారిడార్–4 నిర్మాణానికి	రూ.4,610 కోట్ల అంచనా వ్యయం



కారిడార్–1 (స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్- 34.40 కి.మీ)

మెట్రో స్టేషన్ ఏర్పాటయ్యే ప్రాంతం	స్టేషన్‌కు స్టేషన్‌కు మధ్య దూరం(కి.మీ.లో)
స్టీల్‌ప్లాంట్ ఆర్చ్	ప్రారంభం
వడ్లపూడి	1.00
శ్రీనగర్ కాలనీ	0.85
చినగంట్యాడ	0.80
గాజువాక	2.00
ఆటోనగర్	1.00
బీహెచ్‌పీవీ జంక్షన్	1.20
షీలానగర్	1.10
ఎయిర్‌పోర్టు	2.7
కాకాని నగర్	1.20
ఎన్ఏడీ జంక్షన్	0.90
జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా	1.60
మురళీనగర్	1.06
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల	1.15
కంచరపాలెం	1.37
తాటిచెట్లపాలెం	1.50
అక్కయ్యపాలెం	0.74
గురుద్వారా	0.90
మద్దిలపాలెం	2.34
ఇసుకతోట	0.70
వెంకోజీపాలెం	0.77
హనుమంతువాక	1.43
ఆదర్శనగర్	1.02
జూపార్క్	1.01
ఎండాడ	2.43
క్రికెట్ స్టేడియం	0.74
శిల్పారామం	0.97
మధురవాడ	1.33
కొమ్మాది జంక్షన్	1.02

కారిడార్–1లో 29 స్టేషన్లు



మద్దిలపాలెం వద్ద రానున్న ఇంటిగ్రేటెడ్ స్టేషన్

స్టీల్‌ప్లాంట్ గేట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ మొదటి కారిడార్‌గా, గురుద్వార్ నుంచి పాత పోస్టాఫీస్ వరకూ కారిడార్–2, తాటిచెట్లపాలెం నుంచి ఆర్‌కే బీచ్ వరకూ కారిడార్–3, కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకూ కారిడార్–4గా విభజించారు. తొలి కారిడార్ 34.40 కి.మీ మేర ఉన్న నేపథ్యంలో మొత్తం 29 స్టేషన్లు రానున్నాయి. తొలి మెట్రో స్టేషన్ కేవలం ఒక కిలో మీటర్ దూరంలోనే రానుంది. చాలా ప్రాంతాల్లో కిలోమీటర్ కంటే తక్కువ దూరంలోనే స్టేషన్ ఏర్పాటు కానుంది.

అదేవిధంగా.. మద్దిలపాలెం డిపోని మెట్రో రైల్ స్టేషన్‌ని అనుసంధానం చేస్తూ ఇంటిగ్రేటెడ్ స్టేషన్ ఏర్పాటు కానుంది.

అయోధ్యలో శారదా పీఠం ఏర్పాటు చేయండి

- స్వామీజీలను కోరిన రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుడు రామ్ విలాస్ వేదాంతి

సింహాచలం/పెందుర్తి: అయోధ్యలోని వశిష్ట పీఠాధిపతి, రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుడు రామ్ విలాస్ వేదాంతి బుధవారం శారదా పీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కురుక్షేత్రలో శారదా పీఠం నిర్వహించిన శత సహస్ర చండీ పారాయణ గురించి తెలుసుకుని స్వామీజీలను అభినందించారు. దక్షిణాది హైందవ సంప్రదాయాలను ఉత్తరాదికి వ్యాప్తి చేయాలని కోరారు. అయోధ్యలో రామ జన్మభూమి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. శారదా పీఠం ఆశ్రమాన్ని అయోధ్యలో ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. పలు అంశాలపై చర్చించారు.



స్వామీజీతో చర్చిస్తున్న విలాస్ వేదాంతి

అప్పన్న సన్నిధిలో అయోధ్య వశిష్ట పీఠాధిపతి

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామిని శ్రీరామ్ విలాస్ వేదాంతి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆయనకు దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, బేడామండపంలో ప్రదక్షిణ చేశారు. అర్చకులు ఆయన పేరిట అంతరాలయంలో పూజలు నిర్వహించారు. స్వామి ప్రసాదాన్ని, జ్ఞాపికను ఈవో అందజేశారు.

ఊరూ వాడా ఆరోగ్య సురక్ష

- గత నెల 30 నుంచి వైద్య శిబిరాల నిర్వహణ
- స్పెషలిస్ట్ వైద్యులతో పరీక్షలు
- మొత్తం 91,853 మందికి ఓపీ సేవలు
- పెద్దాస్పత్రులకు 1,649 మంది రిఫర్



గోపాలపట్నంలోని లక్ష్మీనగర్‌లో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మహారాణిపేట: జిల్లా వ్యాప్తంగా స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. వైద్య శాఖ షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్న శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. శిబిరాల్లో ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. వైద్యులు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కరించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఉచితంగా పరీక్షలు.. మందులు

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా జిల్లాలో గత నెల 30 నుంచి నవంబర్ 7వ తేదీ వరకు శిబిరాల నిర్వహణకు వైద్య శాఖ షెడ్యూల్ ఖరారు చేసింది. అర్బన్‌లో 414, రూరల్‌లో 54 శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అర్బన్‌లో 240, రూరల్‌లో 53 శిబిరాలు విజయవంతంగా పూర్తయ్యాయి. అర్బన్, రూరల్‌లో 91,853 మందికి ఓపీ సేవలందించారు. మొత్తం 1,649 మందిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పలు నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేశారు.

- అర్బన్, రూరల్‌లో మొత్తం 11,106 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 5,051 మందికి కళ్లద్దాలు ఇవ్వాలని, 1,025 మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్సల కోసం రిఫర్ చేశారు.
- ప్రతీ శిబిరంలో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, యూరిన్, ఉమ్ము, డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా తదితర పరీక్షలు చేస్తున్నారు.
- రోగులకు అవసరమైన 175 రకాల మందులను అందుబాటులో ఉంచి, వైద్యుల సూచన మేరకు అందజేస్తున్నారు.
- మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులకు రిఫర్ చేసిన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించేలా ఫ్యామిలీ డాక్టర్లు, ఏఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో) పర్యవేక్షిస్తున్నారు.
- ఐదు దశల్లో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.
- జనరల్ మెడిసిన్, డెంటల్, గైనిక్, పిల్లల వైద్యులు, కంటి వైద్యులు శిబిరాలకు హాజరవుతున్నారు. మెడికల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. నర్సింగ్, ఇతర పారా మెడికల్ సిబ్బంది సేవలందిస్తున్నారు.
- కలెక్టర్ మల్లికార్జున ఆదేశాలతో డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు, ఏపీ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల సమన్వయాధికారి రమేష్ కిశోర్, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ కె.రాజేష్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.

విజయవంతంగా శిబిరాలు



జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. సెలవుల్లో మినహా మిగిలిన రోజుల్లో వైద్య శిబిరాలు నిర్వహించి రోగులకు అవసరమైన సేవలు అందిస్తున్నాం. రోగులకు వైద్య సేవలతోపాటు వివిధ రకాల పరీక్షలు, మందులు అందజేస్తున్నాం. కంటి పరీక్షలు చేసి.. అవసరమైన వారిని పెద్దాస్పత్రులకు రిఫర్ చేస్తున్నాం.

– డాక్టర్ పి.జగదీశ్వరరావు, డీఎంహెచ్‌వో

శిబిరాల నిర్వహణ బాగుంది



ఒంట్లో నలతగా ఉంది. మా ఇంటికి దగ్గర్లోనే వైద్య శిబిరం జరుగుతుందని తెలుసుకుని వెళ్లాను. శిబిరంలో వైద్యులు బాగా చూశారు. వివిధ రకాల పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. ప్రభుత్వమే ఇంటికి దగ్గరలోనే వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వానికి నా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు.

– సుధా అనిత, వెంకటేశ్వర మెట్ట

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది. గతంలో ఎంతో మంది పాలకులను చూశాం. ఆస్పత్రికి వెళ్లినా చూసిన దాఖలాలు లేవు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్యం ప్రజలకు చేరువైంది. ఇంటికి దగ్గరలోనే వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా పరీక్షలు చేస్తున్నారు. చాలా బాగుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

– కందుకూరి పద్మావతి, వెంకటేశ్వర మెట్ట

రూ.100 కోట్లతో క్లినికల్ అండ్ బయో మెడికల్ సెంటర్

- ఉప రాష్ట్రపతి చేతులమీదుగా శంకుస్థాపనకు సన్నాహాలు
- సెంటినరీ పైలాన్ ప్రారంభం


మహారాణిపేట: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటన ఖరారు కావడంతో.. ఆయన చేతుల మీదుగా పలు కార్యక్రమాలు చేపట్టడానికి ఆంధ్రా మెడికల్ కాలేజీ సన్నాహాలు చేస్తోంది. రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సెంటినరీ పైలాన్‌ను ఉప రాష్ట్రపతి ప్రారంభించనున్నారు. అమెరికాలో స్థిరపడ్డ వైద్యులు, వైద్య విద్యార్థుల సహకారంతో రూ.20 కోట్ల వ్యయంతో క్లినికల్ అండ్ బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్‌కు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టుకు అమెరికాలో స్థిరపడ్డ వైద్యులు తొలి విడతగా రూ.20 కోట్లు అందించినట్లు ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు తెలిపారు. ఈ నిధులతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, త్వరలో పనులు మొదలు పెడతామన్నారు. అలాగే ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించడంతో పాటు ఏఎంసీ ప్రాంగణంలో ఉపరాష్ట్రపతి మొక్కలు నాటనున్నారు.

రూ.25కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం

ఆంధ్రా మెడికల్ కాలేజీ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబీ) మంజూరైంది. రూ.25 కోట్ల నిర్మించనున్న ఈ బ్లాక్‌ను ఈ నెల 27న కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ ఎల్.మాండవియా వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు విడుదల చేస్తాయి. 50 పడకలతో మార్చురీ ఎదురుగా ఈ బ్లాక్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఏఎంసీ వర్గాలు తెలిపాయి.

రేపు స్థాయీ సంఘ సమావేశం

డాబాగార్డెన్స్: జీవీఎంసీ స్థాయీ సంఘ సమావేశం ఈ నెల 27న నిర్వహించనున్నారు. మేయర్, స్థాయీ సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి జరిగే సమావేశంలో 52 అంశాలు సభ్యుల ఆమోదానికి చర్చకు రానున్నాయి. వినాయక చవితి పురస్కరించుకుని జోన్–3 పరిధి పెద్ద జాలారిపేట, ఆర్టీసీ డిపో వెనుక బీచ్‌లో 10 రోజుల పాటు షిఫ్టుల రూపంలో నిమజ్జన సేవలు అందించిన ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున రోజుకు రూ.50 మందికి రూ.25 వేలు చెల్లించే అంశం, జోన్–8 పరిధి 89 నుంచి 98 వార్డుల్లో రాత్రివేళ పారిశుధ్య పనులు మూడు నెలల పాటు నిర్వహించేందుకు అదనపు సిబ్బంది నియామకం, 29వ వార్డు వేంకటేశ్వరనగర్‌లో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనం స్థానంలో రూ.49.95 లక్షలతో జీ+1 తరహాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, 29వ వార్డు శ్రీరంగపురంలో శిథిలావస్థలోని కమ్యూనిటీ హాల్‌ను కూల్చి, ఆ స్థానంలో జీ+1 తరహాలో కమ్యూనిటీ హాల్‌ను రూ.49.90 లక్షలతో నిర్మాణం చేపట్టడం, 90వ వార్డు వినోద్‌నగర్ సచివాలయ పరిధిలో శిథిలావస్థలోని కమ్యూనిటీ హాల్‌ను తొలగించి, మొదటి అంతస్తు నిర్మాణం, 95వ వార్డు పురుషోత్తపురం మరిడిమాంబ ఆలయం వద్ద సీసీ కాలువ నిర్మాణం, పలు వార్డుల్లో సీసీ రోడ్ల పునరుద్ధరణ, జీవీఎంసీ ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ అంశాలు చర్చకు రానున్నాయి.



నయా సైబర్ మోసం

- విద్యుత్ బిల్లు కట్టలేదని వ్యక్తికి మెసేజ్
- నిజమని నమ్మడంతో రూ.3లక్షలు టోకరా
- సైబర్ క్రైంకు ఫిర్యాదు చేసిన బాధితుడు
- దర్యాప్తు చేసి డబ్బులు తిరిగి ఇప్పించిన పోలీసులు

దొండపర్తి: నగరంలో ఓ వ్యక్తికి విద్యుత్ బిల్ అప్డేట్ కాలేని, కనెక్షన్ కట్ అవుతుందని.. ఈ నంబర్‌కు కాల్ చేయండి అంటూ ఓ మెసేజ్ వచ్చింది. అది నిజమని నమ్మిన ఆ వ్యక్తి ఫోన్ చేసి వారు చెప్పిన విధంగా చేయడంతో అతని బ్యాంక్ అకౌంట్‌లోని రూ.3 లక్షలు డెబిట్ అయ్యాయి. దీంతో మోసపోయానని గ్రహించిన ఆ వ్యక్తి వెంటనే సైబర్ క్రైం పోలీసులు ఫిర్యాదు చేశాడు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఆదేశాల మేరకు డీసీపీ–1 కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ భవానీప్రసాద్ దర్యాప్తు చేపట్టారు. బాధితుడి బ్యాంక్ స్టేటమెంట్ ద్వారా డబ్బులు ఎక్కడకు వెళ్లాయో తెలుసుకుని వారికి మెయిల్ ద్వారా మెసేజ్ చేయడంతో పాటు సదరు సంస్థ నోడల్ అధికారితో మాట్లాడి నగదును హోల్డ్ చేశారు. తర్వాత ఆ డబ్బు క్రోమా రిటైలర్‌కు వెళ్లినట్లు గుర్తించి వారిని సంప్రదించగా, ఆ సంస్థ లావాదేవీని పరిశీలించి అది ఫ్రాడ్‌గా గుర్తించింది. దీంతో ఆ నగదును మళ్లీ బాధితుడి ఖాతాకు బదిలీ చేసింది. విద్యుత్ కనెక్షన్ రద్దు అవుతుందని, బిల్లు అప్డేట్ కాలేదని మెసేజ్ వస్తే నమ్మవద్దని సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ భవానీ ప్రసాద్ ప్రజలకు సూచించారు.

రాళ్లల్లో.. ఇసకల్లో..!



విశాఖ సాగర తీరం నిత్య నూతనం.. ఎన్ని సార్లు చూసినా తనివి తీరని సహజ సౌందర్యం.. అందుకే పర్యాటకులు, సందర్శకులు వైజాగ్ బీచ్‌కు పోటెత్తుతుంటారు. నురుగలు కక్కుతూ ఎగసి పడే అలలు.. రాళ్ల మధ్య నుంచి దూసుకు రావడానికి ప్రయత్నించే కెరటాలు.. తమ వల్ల కాదంటూ మళ్లీ వెనక్కే పయనమయ్యే తీరు కనువిందు చేస్తుంటాయి. తీరంలోని ఇసుక తిన్నెలకు ఆనుకుని ఉన్న రాతి శిలలను అదే పనిగా జలకాలాడిస్తుంటాయి. అందుకే ఆ రాతి శిలలు నిత్యం మిలమిలా మెరిసిపోతూ కనువిందు చేస్తుంటాయి. వాటి అందాలను తిలకించడానికేనా? అన్నట్టు భానుడు తన కిరణాలను ప్రసరిస్తూ ఉంటాడు. ఇవన్నీ వెరసి ఇసుక బంగరు వర్ణంతో శోభిల్లుతూ చూడముచ్చట గొలుపుతుంది. ఇలా రాళ్లల్లో ఇసకల్లో రాశాను ఇద్దరి పేర్లు.. అంటూ ఓ సినీ గేయ రచయిత కలం నుంచి జాలువారినట్టుగానే వైఎంసీఏ వద్ద ఈ అపురూప దృశ్యాలన్నీ గోచరించాయి.

– ఫొటోలు: సాక్షి, ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం



అలల తాకిడికి అందంగా రాళ్లు



గంగమ్మ ఒడికి దుర్గమ్మ



దుర్గమ్మ గంగమ్మ ఒడిని చేరుకుంది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో పూజలు అందుకున్న దుర్గాదేవికి భక్తులు వీడ్కోలు పలుకుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి విగ్రహాలను భారీ ఊరేగింపుతో పెదజాలరిపేట తీరానికి తరలిస్తున్నారు. జగన్మాతను స్తుతిస్తూ, నీరాజనాలు సమర్పించి, గంగ ఒడికి చేర్చుతున్నారు. పెదజాలరిపేటలో నిర్దేశించిన ప్రాంతాల్లో నిమజ్జనానికి అనుగుణంగా పోలీసులు ఏర్పాట్లు చేశారు. గత ఈతగాళ్ల తీరం నుంచి అమ్మవారి ప్రతిమలను తీసుకువెళ్లి నిమజ్జనం చేస్తున్నారు.

– ఎంవీపీ కాలనీ, ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్





అమ్మవారి ప్రతిమలను నిమజ్జనం చేస్తున్న భక్తులు



24వ వార్డు నక్కవానిపాలెంలో అనుపోత్సవంలో భాగంగా గటాలతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

విహార యాత్రలో విషాదం

- రైవాడ జలాశయంలో కలాసీ గల్లంతు
- బోటు బోల్తా పడటంతో ప్రమాదం
- సురక్షితంగా బయటపడ్డ ఐదుగురు

స్నేహితుల విహార యాత్ర ఓ కుటుంబంలో విషాదం నింపింది. సరదాగా రైవాడ జలాశయాన్ని చూసొద్దామని వీరు వెళ్లగా, అక్కడ బోటు బోల్తా పడి ఒకరు గల్లంతు కాగా, ఐదుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషాద ఘటన దేవరాపల్లిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.

దేవరాపల్లి: రైవాడ జలాశయంలో బోటు బోల్తా పడిన ఘటనలో కలాసీ గల్లంతయ్యాడు. సబ్బవరం మండలం బలుసుపాలేనికి చెందిన రొంగలి సత్తిబాబు (38) ఆరుగురు స్నేహితులతో కలిసి జలాశయానికి విహారయాత్రకు వచ్చి ఈ ప్రమాదానికి గురయ్యాడు. సబ్బవరంలో కలాసీగా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్న సత్తిబాబుతోపాటు గండి బోయిన నూకరాజు, చల్లా రాము, శానాపతి అప్పలనాయుడు, గొంప శ్రీను, లెక్కల గంగునాయుడు దసరా వేడుకను పురస్కరించుకుని జలాశయం సందర్శనకు ద్విచక్ర వాహనాలపై వచ్చారు. అక్కడ పరిసరాల్లో సరదాగా గడిపిన వీరంతా మధ్యాహ్నం అక్కడే కలిసి భోజనం చేశారు. అప్పటి వరకు అందరితో సరదాగా గడిపిన సత్తిబాబు ఒడ్డున నిలిపి ఉన్న బోటు (చేపల బోటు) ఎక్కి జలాశయంలోకి వెళ్లే ప్రయత్నం చేశాడు. దీంతో ఒక్కసారిగా బోటు బోల్తా పడటంతో అందులో మునిగిపోయాడు. అందరూ చూస్తుండగానే మునిగిపోవడంతో మిగిలిన వారంతా చేసిన ప్రయత్నాలన్నీ ఫలించలేదు. తమతోపాటు వచ్చి జలాశయంలో మునిగిపోయిన సహచర కలాసీ ఆచూకీ కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో అదేరోజు సాయంత్రం దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి గాలింపు చర్యలకు దిగినట్టు ఎస్‌ఐ డి. నాగేంద్ర తెలిపారు.



రొంగలి సత్తిబాబు(ఫైల్)

◆ **సబ్బవరం మండలం బలుసుపాలెంలో విషాద ఛాయలు**

గల్లంతైన సత్తిబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భవానీ మాలధారణ దీక్ష పూర్తి చేసుకున్న కుమారుడిని తన భార్యతో కలిసి బుధవారం ఉదయం విజయవాడ దుర్గాదేవి దర్శనానికి సాగనంపాడు. అనంతరం సహచర కలాసీలతో కలిసి జలాశయం వద్ద సరదాగా గడిపేందుకు వచ్చిన సత్తిబాబు గల్లంతవ్వడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

Vehicle for Sale

Vehicle No.	Make	Model
AP39UJ5051	AL DOST PLUS	2022
AP05TD-2900	AL DOST	2015

Cont. 9000600239
SHRIRAM FINANCE LTD

రేపు జాబ్‌మేళా

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరియర్ సర్వీస్ సెంటర్‌లో ఈనెల 27న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్) తెలిపారు. ఎంఏఎస్ మెరైన్ సర్వీస్, ఫ్లిప్‌కార్ట్, వరుణ్ మోటార్స్, ఎల్.వి.ప్రసాద్ ఐ ఆస్పత్రి, ముత్తూట్ ఫైనాన్స్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 295 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. పోర్ట్ సర్వేయర్స్, అసోసియేట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ నర్స్, కెమిస్ట్, ట్రైనీ కెమిస్ట్, జూనియర్ ఆఫీసర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఫార్మాసిస్ట్ తదితర ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ, పీజీ పూర్తిచేసిన 18–45 ఏళ్ల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులన్నారు. ఆయా ఉద్యోగాలను బట్టి జీతం నెలకు రూ.13,000 నుంచి రూ.27,000ల వరకు ఉంటుందన్నారు.

నేడు సివిల్ సప్లయిస్ కమిషనర్ రాక

మహారాణిపేట: రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ గురువారం విశాఖ వస్తున్నారు. విజయవాడ నుంచి విమానంలో గురువారం సాయంత్రం 4.10 గంటలకు విశాఖ చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి నేరుగా ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. రాత్రికి అక్కడ బస చేస్తారు. శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

THE CHODAVARAM CO-OPERATIVE SUGARS LIMITED, GOVADA-531023
Chodavaram (M), Anakapalli Dist., (A.P.)

E-AUCTION TENDER NOTICE

E-auction for sale of 1000 M.Ts. of Molasses of the Chodavaram Co-operative Sugars Limited, Govada pertaining to 2022-23 crushing season's production will be conducted through AP e-procurement (Konugolu Portal) on **10-11-2023 from 3-05 P.M. to 6-05 PM.** The Molasses buyers can go through AP e-procurement (Konugolu Portal) konugolu.ap.gov.in for terms & conditions of e-auction. **(Tender ID No. 23242).**

Place : Govada
Date : 25-10-2023
MANAGING DIRECTOR

యువతిని వేధిస్తున్న యువకుడు అరెస్ట్

దొండపర్తి: యువతి ఫొటోను మార్ఫింగ్ చేసి వాట్సాప్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన యువకుడిని సైబర్ క్రైం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. నగరానికి ఒక యువతి ఫొటోను సోషల్ మీడియాలో యువకుడు సేకరించి పిక్స్ ఆర్ట్ అనే మొబైల్ యాప్‌లో మార్ఫింగ్ చేశాడు. ఆ ఫొటోను సదరు యువతి వాట్సాప్ నెంబర్‌కు పంపించాడు. తనకు డబ్బులు ఇవ్వకపోతే పోర్న్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తానని బెదిరించాడు. దీంతో సదరు యువతి వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఆదేశాల మేరకు సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ భవానీ ప్రసాద్ దర్యాప్తు చేపట్టి సాంకేతికత సహాయంతో మార్ఫింగ్ ఫొటోలు పంపించింది కంచరపాలెం బర్మాక్యాంప్‌కు చెందిన బొడ్డేటి డిల్లేష్(19)గా గుర్తించారు. దీంతో అక్కడిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు.



డిల్లేష్

వీడెక్కడి వరుడండీ బాబూ!

- కుంటి సాకులతో పెళ్లికి నిరాకరణ
- వివాహం రద్దు చేసుకున్న వధువు బంధువులు

గోపాలపట్నం: అంతటా సందడి వాతావరణం.. కొత్త జీవితంలో అడుగు పెడుతున్న ఆ జంటను చూసి ఇరు కుటుంబాల సంతోషానికి అవధుల్లేవు. పాస్టర్లు ప్రార్థనలు చేసి, క్రీస్తు దీవెనలు అందజేశారు. నూతన జంట కలకాలం చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఉంగరాలు మార్చుకునే క్షణం రానే వచ్చింది. ఇంతలో బిగ్ ట్విస్ట్. పెళ్లి కొడుకు బాత్రూమ్‌కు అని చెప్పి వెళ్లాడు. అక్కడి నుంచి ఎంతకీ రాకపోవడంతో బంధువులు ఆందోళనకు గురయ్యారు. బాత్రూమ్ వద్దకు వెళ్లి తలుపులు ఎంత కొట్టినా అతను తెరవలేదు. చివరకు బతిమలాడటంతో బయటకు వచ్చి పెళ్లి ఇష్టం లేదని బాంబు పేల్చాడు. ఏవో కుంటిసాకులు చెప్పుకొచ్చాడు. దీంతో బంధువులు, పెళ్లి పెద్దలు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంతా కొడతారేమోనన్న భయంతో వరుడు డయల్ 100కు ఫోన్ చేశాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్టేషన్‌కు పెళ్లి కొడుకు, పెళ్లి కుమార్తె, వారి బంధువులను పిలిపించారు. వరుడు, వధువుకు కౌన్సెలింగ్ ఇచ్చి పెళ్లికి ఒప్పించే ప్రయత్నం చేశారు. అర్థం పర్థం లేని వరుడి తీరును చూసి వధువు, ఆమె బంధువులు వివాహానికి నిరాకరించారు. పెద్దల సమక్షంలో ఇరు వర్గాల మధ్య ఒప్పందం కుదరడంతో ఈ వివాహం రద్దయింది. ఈ ఘటన బుధవారం పాత గోపాలపట్నంలోని ఓ చర్చిలో చోటు చేసుకుంది. నగరానికి చెందిన అమ్మాయికి, పాత గోపాలపట్నంకు చెందిన అబ్బాయికి మూడు నెలల కిందట పెళ్లి సంబంధం కుదిరింది. కట్నంగా రూ.3 లక్షలు, తులమున్నర చైన్, ద్విచక్రవాహనం లాంఛనంగా ఇచ్చేందుకు పెళ్లి కుమార్తె తరఫు వారు అంగీకరించారు. బుధవారం వివాహం జరిపించేందుకు నిర్ణయించారు. కొద్ది క్షణాల్లో పెళ్లి తంతు ముగుస్తుందనగా.. వరుడు తీరుతో రద్దయింది. పెళ్లి సంబంధం కుదిర్చిన తర్వాత ఫోన్‌లో అమ్మాయి సరిగ్గా మాట్లాడలేదన్న కారణంతో పెళ్లికి వరుడు నిరాకరించినట్లు తెలిసింది.

నీతి ఆయోగ్ ఏబీ ఫెలోగా ఏయూ పరిశోధకురాలు

ఏయూక్యాంపస్: భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ బ్లాక్ ఫెలోగా ఏయూ బయోకెమిస్ట్రీ విభాగం పరిశోధకురాలు బాతా హెప్సిబా వినీల ఎంపికయ్యారు. ఈ మేరకు ఆమెకు బుధవారం అధికారిక ఉత్తర్వులు అందాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వై.రామవరం మండలానికి యాస్పిరేషనల్ బ్లాక్స్ ఫెలో(ఏబీఎఫ్)గా వినీల సేవలందిస్తారు. ఈ సందర్భంగా ఆమెను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏబీఎఫ్‌గా ఎంపికైన వారికి నెలకు రూ.55 వేలు స్టైపెండ్ అందిస్తారు. వారు తమకు కేటాయించిన మండలం సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి, అమలు చేస్తారు. స్థానిక ప్రజలకు వర్క్‌షాపులు, అవగాహన సదస్సులు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం నీతి ఆయోగ్ నుంచి అందిస్తుంది. దేశవ్యాప్తంగా మొత్తం 500 యాస్పిరేషనల్ బ్లాకులను ఎంపిక చేయగా.. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 15 బ్లాక్‌లు ఉన్నాయి.



ఏయూ వీసీ ప్రసాదరెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న హెప్సిబా వినీల

సరకు నిల్వల్లో వ్యత్యాసం

- రేషన్ డిపోల్లో తనిఖీల్లో గుర్తింపు

సాక్షి, విశాఖపట్నం : నగరంలోని పలు రేషన్ డిపోల్లో పౌర సరఫరాల శాఖాధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కంచరపాలెం సర్కిల్–1 పరిధి దేవేంద్రనగర్, ధర్మానగర్, రెడ్డికంచరపాలెం, రవీంద్రనగర్‌తో పాటు శివాజీపాలెంలో 0387204 నంబర్ రేషన్ దుకాణం, ఎంవీపీ కాలనీలోని 0387200 రేషన్ షాపులను అధికారులు తనిఖీ చేశారు. సరకుల్లో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించిన డీలర్లపై 6ఏ కేసు నమోదు చేశారు. తనిఖీల్లో సీతమ్మధార డీటీ త్రినాథ్, సర్కిల్ –2 చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, భారతి, మురళి, రామకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రమణ, లలిత, అనూష పాల్గొన్నారు.



ఎంవీపీ కాలనీలోని డిపోలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఆర్బీకేలలో ఈ-క్రాప్ ముసాయిదా

దొండపర్తి: జిల్లాలో ఖరీఫ్–2023 పంట సీజన్‌లో 22, 214 ఎకరాల పంట సాగుకు సంబంధించి నమోదైన ఈ–క్రాప్ ముసాయిదా జాబితా సామాజిక తనిఖీ కోసం ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గ్రామ సభలు నిర్వహించి అందులో ఈ–క్రాప్‌లో నమోదైన వారి వివరాలను సమగ్రంగా చదివి వినిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఆర్బీకేల్లో ఉన్న జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే వీఏఏ/వీహెచ్‌ఏలను సంప్రదించి రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. ఈ–క్రాప్–2023 సవరణకు ఇదే చివరి అవకాశమని స్పష్టం చేశారు. తుది జాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు జరగవని తేల్చి చెప్పారు.

సత్తా చాటిన అహానా, భవేష్

విశాఖ స్పోర్ట్స్: జోనల్ స్థాయి సీబీఎస్‌సీ క్లస్టర్ 7 మీట్‌లో భాగంగా నిర్వహించిన పోటీల్లో అహానా, భవేష్ సత్తా చాటారు. షూటింగ్ పోటీల్లో అహానా రాతి విజేతగా నిలిచి, జాతీయ స్థాయి సీబీఎస్‌సీ క్లస్టర్ మీట్‌కు అర్హత సాధించింది. నేవీ స్కూల్‌కు చెందిన బాలుర అండర్–19 ఫుట్‌బాల్ జట్టు విజేతగా నిలవగా.. భవేష్ ఉత్తమ గోల్‌కీపర్‌గా నిలిచాడు. బాలుర బాస్కెట్‌బాల్ జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.

విశాఖ బులియన్

24 క్యారెట్స్(10 గ్రా.)	రూ.61,690
22 క్యారెట్స్(10 గ్రా.)	రూ.56,550
వెండి(కిలో):	రూ.78,000

చికెన్ ధరలు



చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

బ్రాయిలర్ (లైవ్)	: రూ.120
స్కిన్	: రూ.210
స్కిన్‌లెస్	: రూ.220

కోడిగుడ్ల ధరలు

	రూ.లలో (వందకు)
విశాఖ	540.00
విజయనగరం	544.00
శ్రీకాకుళం	544.00

పలు రైళ్ల గమ్యం కుదింపు



తాటిచెట్లపాలెం : వాల్తేర్ డివిజన్, కొత్తవలస – కిరండూల్ (కేకే) లైన్‌లో ప్రయాణించే పలు ప్రయాణికుల రైళ్ల ఆయా తేదీల్లో గమ్యం కుదిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి ఓ ప్రకటనలో తెలిపారు.

◆ విశాఖపట్నంలో ఈ నెల 25న బయల్దేరిన విశాఖపట్నం – కిరండూల్ (18514) నైట్ ఎక్స్‌ప్రెస్ కోరాపుట్ వరకే నడిచింది. తిరుగు ప్రయాణంలో 26న కిరండూల్ – విశాఖపట్నం (18513)ఎక్స్‌ప్రెస్ కిరండూల్‌లో నుంచి కాకుండా కోరాపుట్ నుంచి బయల్దేరి విశాఖపట్నం చేరుకుంటుంది.

◆ హౌరాలో ఈ నెల 25న బయల్దేరిన హౌరా – జగదల్‌పూర్ (18005) సమలేశ్వరి ఎక్స్‌ప్రెస్ టిట్లాఘడ్ వరకే నడిచింది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 26న జగదల్‌పూర్ – హౌరా (18006) ఎక్స్‌ప్రెస్ జగదల్‌పూర్ నుంచి కాకుండా టిట్లాఘడ్ నుంచి బయల్దేరి హౌరా చేరుకుంటుంది.

◆ భువనేశ్వర్‌లో ఈ నెల 25న బయల్దేరే భువనేశ్వర్ – జగదల్‌పూర్ (18447) హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ కోరాపుట్ వరకే నడిచింది. తిరుగు ప్రయాణంలో 26న జగదల్‌పూర్ – భువనేశ్వర్ (18448)ఎక్స్‌ప్రెస్ జగదల్‌పూర్ నుంచి కాకుండా కోరాపుట్ నుంచి బయల్దేరి భువనేశ్వర్ చేరుకుంటుంది.

బెంగళూరు – హౌరా ఎక్స్‌ప్రెస్ రీ షెడ్యూల్

బుధవారం ఉదయం 10.35 గంటలకు బెంగళూరులో బయల్దేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూరు – హౌరా (12864) ఎక్స్‌ప్రెస్ సుమారు గంటన్నర ఆలస్యంగా మధ్యాహ్నం 12గంటలకు బయల్దేరింది. అంతే ఆలస్యంగా ఈ రైలు ఆయా స్టేషన్లకు చేరుకోనుంది.

నరసారావుపేటలో హాల్ట్ తొలగింపు

తాటిచెట్లపాలెం : దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు – గుంతకల్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్ పనుల్లో భాగంగా సతులూర్ – నరసారావుపేట – మునుమాక స్టేషన్లలో రెండో లైన్ పనులు చేపడుతున్నందున ఈ మార్గంలో నడిచే పలు రైళ్లకు ఆయా తేదీల్లో నరసారావుపేటలో హాల్ట్‌ను తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి తెలిపారు. ఈ నెల 26, 28, 30, 31న షాలిమార్ – వాస్కోడిగామా (18047) ఎక్స్‌ప్రెస్, ఈ నెల 26, 27, 29, 31, నవంబరు 2న వాస్కోడిగామా – షాలిమర్ (18048) ఎక్స్‌ప్రెస్, ఈ నెల 26 నుంచి నవంబరు 2 వరకు భువనేశ్వర్ – బెంగళూరు – భువనేశ్వర్ (18463 /18464) ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, ఈ నెల 27న పూరీ – యశ్వంత్‌పూర్ (22883), 28న యశ్వంత్‌పూర్ – పూరి (22884) ఎక్స్‌ప్రెస్, ఈ నెల 27న శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం – హౌరా (22832) ఎక్స్‌ప్రెస్ నరసారావుపేటలో ఆగవు. ప్రయాణికులు మార్పులను గమనించాలని సూచించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE
■ **Discount Sale 35% & EMI Avl.** VMRDA Gated Community Plots Rs.6,499/- Per Sq.Yd. Very Near to Vizag RTC Complex. Elite Homes Director. Ph : 79958 81655 [V-851]

TO - LET
■ **To - Let For Commercial Shop** & Office. Purpose 850 Sft. Kommadhi to Sivasakthinagar Main Road Facing. Ph : 62815 24674 [V-776860]

Services

BUSINESS OFFER
■ Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+ Incentives. సంప్ర: 8267820117. [T-1200098]

GOLD LOANS
■ **లోకేష్ గోల్డ్ లోన్స్ :–** బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 11135]

SEPTIC TANK CLEAN
■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2218]

www.sakshi.com

LOST OF DOCUMENT
I **SADI YELLAYYAMMA** W/o Sadi Appa Rao, R/o 2-3, Vellanki anandapuram, VSP. Lost my Property Original Document while I was travelling Old Resapuvanipalem to VSP City, my document No : **8908/1979** Registered by Suryabagh sub register office, VSP. If any one find the document please return to my Phone Number
98666 00244

Wanted
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221788]
■ ప్రముఖ కంపెనీకి సేల్స్‌లో అనుభవం కలిగిన సేల్స్‌మెన్ మరియు గొడౌన్‌లో పనిచేయుటకు లేడీ హెల్పర్స్ కావలెను. అక్కయ్యపాలెం దగ్గరలో వారికి ప్రాధాన్యత. ఫోన్ : 81436 64468 [V-797356]
■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, హెల్పర్లు, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. PF, ESI, జీతం : 15వేలు, RSR, జగదాంబ థియేటర్ నుంచి జిల్లీ కోర్టు రోడ్డులో, విమల్ షోరూమ్ పై, 3rd ఫ్లోర్, వైజాగ్. ఫోన్: 87904 11889, 73065 82829 [V-1242]
■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 20K, ఫోన్: 8977639662, 8977639663 [HA-765]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వంట మనుషులు, వార్డ్ బాయ్స్, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12454]

CHANGE OF NAME
I, undersigned Srigiri Venkata Surya Satya Hanuma Sirisha (New Name) aged 34 years W/o SRIGIRI KRISHNA D no-39-22-28/1,flat no S F - 1 , P V R P l a z a , k a l i n a g a nagar,Madhavadhara, Visakhapatnam-530007 Changing My Name From PYDIMUKKULA VENKATA SURYA SATYA HANUMA SIRISHA (Old Name) To Srigiri Venkata Surya Satya Hanuma Sirisha (New Name) Shall Hence Forth I am Being Called As Srigiri Venkata Surya Satya Hanuma Sirisha(New Name) For all Purposes

CHANGE OF NAME
I, **MADDI SAROJINI DEVI** (Old Name) W/o.Late Villuri Nageswara Rao, Flat No. 206, C-Block, Comforthomes, Purushothapuram, Sujathanagar, Pendurthi, Visakhapatnam - 530 051. I Have Changing my name by **MADDI SAROJINI DEVI** (Old Name) to **VILLURI SAROJINI DEVI** (New Name) Henceforth I am being called as **VILLURI SAROJINI DEVI** (New Name) for all purposes.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	: 90101 96663
గాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in అస్తి తనిఖీ కొరకు : 82494 83472

ఇ.-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన అస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన అస్తి/అస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **" అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు, పార్టనర్స్ & హామీదారులు మరియు లీగల్ వారసులు : మెస్సర్స్ రాఘవ ఆక్వా ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న **మేనేజింగ్ పార్టనర్స్: 1) శ్రీ రెడ్ల వీర రాఘవరావు, 2) శ్రీమతి జల్లి సునీత,** డోర్ నెం.16-9-96, దేగలవారి వీధి ఎదురుగా, రెస్ట్ హౌస్ రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **3) శ్రీ రెడ్ల వీరరాఘవరావు,** తండ్రి: చిన్న నారాయణ మూర్తి, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఎడి కొత్త రోడ్డు, విశాఖపట్నం–530009, ఆంధ్రప్రదేశ్, **4) శ్రీమతి జల్లి సునీత,** భర్త: సాగర్, డోర్ నెం.11-194, కార్మెల్ స్కూలు, నాగరాజు పేట, పాలకొల్లు పోస్టు మరియు మండలం–534260, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, **5) శ్రీమతి రెడ్ల మంగా దేవి,** భర్త: వీరరాఘవరావు, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఎడి కొత్త రోడ్డు, విశాఖపట్నం–530009, ఆంధ్రప్రదేశ్, **6) శ్రీమతి అచంట ధనలక్ష్మి,** భర్త: నాగ సత్య శ్రీనివాస ప్రభాకర్, డోర్ నెం.16-3-23/1, గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వైపు, నరసాపురం–534275, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, **7) శ్రీ జనకోటి శ్రీనివాసు,** తండ్రి: తమ్మారావు, డోర్ నెం.1-8, కాపుల వీధి, గోరింట, పెద్దాపురం–533433, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, **8) శ్రీ రెడ్ల శ్రీనివాసరావు,** తండ్రి: వీరరాఘవరావు, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఎడి కొత్త రోడ్డు, విశాఖపట్నం –530009, ఆంధ్రప్రదేశ్.

డిమాండ్ నోటీసు తేది: 28-01-2022 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: **తేది.25-10-2023** నాటికి **రూ.3,53,12,356/-** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

అస్తి వివరములు:
శ్రీమతి జల్లి సునీత గారి పేరున గల స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్, పాలకొల్లు మండలం, పాలకొల్లు రూరల్ గ్రామం & పంచాయితీ ఏరియా, పాలకొల్లు నాన్ మున్సిపల్ గ్రామం, ఆర్‌యస్.నెం.40/2లోని ఎ.3.84 సెంట్ల పూర్తి విస్తీర్ణంలో ఉత్తరం వైపు కొత్త ఆర్‌యస్ నెం.40/2ఎలోని ఎ.0.40 సెంట్ల పూర్తి విస్తీర్ణం లేదా 1936 చ॥గ॥ల నివాస స్థలం అందు అసెస్మెంట్ నెం.877, డోర్ నెం.11-70తో గల ఆర్‌సిసి & టిన్ షీట్ రూఫ్ భవనం శ్రీమతి జల్లి సునీత, భర్త : సాగర్ గారికి చెందినది. (**డాక్యుమెంట్ నెం.66/2010, తేది: 05-01-2010, సెటిల్‌మెంట్ డీడ్ నెం.736/2019, తేది: 08-02-2019, రెక్టిఫికేషన్ డీడ్ నెం.1359/2019, తేది: 05-03-2019** ప్రకారం). **డీడ్ ప్రకారం హద్దులు: తూర్పు:** కాలువ గట్టు రోడ్డు అనగా పాలకొల్లు – వర్ధవానిపాలెం రోడ్డు, **పడమర:** శ్రీ బొల్ల నరసింహమూర్తి గారి గోడౌన్ స్థలం, **దక్షిణం:** శ్రీ జల్లి సాగర్ గారి స్థలం, **ఉత్తరం:** శ్రీ బొల్ల నరసింహమూర్తి గారి స్థలం. **వాస్తవంగా ఉన్న హద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** కళ్యాణ మండపం, **దక్షిణం:** జల్లి సాగర్ గారికి చెందిన మిగిలిన స్థలం, **ఉత్తరం:** కళ్యాణ మండపమునకు దారి.

రిజర్వు ధర : రూ.2,30,00,000/-	ధరావత్తు : రూ.23,00,000/-	బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 22-11-2023	సమయం : ఉ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు	

అస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 01-11-2023 నుండి 21-11-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, లాగిన్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004 ను సంప్రదించండి.
2) అస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 25-10-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా